
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 25-11-2025 సంపుటి : 1 సంచిక : 81 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## ఇకపై డబ్బు ఉండదు.. ఉద్యోగం అనేది కనుమరుగవుతుంది

కృత్రిమ మేధస్సు మరియు రోబోటిక్ సాంకేతికతల అభివృద్ధి కారణంగా, రాబోయే ఇరవై సంవత్సరాలలో డబ్బు అనేదే ఉండదు అని ఎలాన్ మస్క్ అంచనా వేశారు.



కృత్రిమ మేధస్సు మరియు రోబోటిక్ సాంకేతికతల అభివృద్ధి కారణంగా, రాబోయే ఇరవై సంవత్సరాలలో డబ్బు అనేదే ఉండదు అని ఎలాన్ మస్క్ అంచనా వేశారు.పని అనేది ఒక ఐచ్ఛిక ఎంపిక గా మారుతుందని ఆయన పేర్కొన్నారు.సాంకేతిక పురోగతి ఇదే వేగంతో కొనసాగితే, మిగతా 2లో

## ఉక్రెయిన్ విషయంలో అమెరికా చేస్తున్న కృషికి మేము కృతజ్ఞులం.

మాకు అమెరికా నాయకత్వం ఎంతో ముఖ్యమైనది. వీలైనంత వరకు మేము నిర్మాణాత్మకంగా పనిచేస్తూనే ఉన్నాం అని చెప్పుకొచ్చారు.



ఉక్రెయిన్ నాయకత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విమర్శలు చేశారు. ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం ముగించడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు కీవ్ అసలు కృతజ్ఞత మిగతా 2లో

## బంగ్లాలో భూకంపం 10 మంది మృతి

బంగ్లాదేశ్ లో భూకంపం బీభత్సం సృష్టించింది. మధ్య బంగ్లాదేశ్ ప్రాంతాలలో పాటు ఆ దేశ రాజధాని ఢాకాలోని భూమి కంపించింది.




బంగ్లాదేశ్ లో భూకంపం బీభత్సం సృష్టించింది. మధ్య బంగ్లాదేశ్ ప్రాంతాలలో పాటు ఆ దేశ రాజధాని ఢాకాలోని భూమి కంపించింది. దీంతో 10 మంది మృతి చెందడంతో మిగతా 2లో

### కోటిసంతకాల సేకరణ విజయవంతం..

## టిడిపి అవినీతి చాలా పెద్దది



- రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ విజయవంతంగా ముగిసిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.
- తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన పార్టీలకు అతీతంగా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని చెప్పారు. టీడీపీకి ఓటు వేసిన వారు, ఆ పార్టీ సానుభూతిపరులు కూడా కోటి సంతాకాల్లో భాగమయ్యారని పేర్కొన్నారు.
- పేదవర్గాల పిల్లలు డాక్టర్లు కావాలన్న కలలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూపం ఇచ్చిందని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ విజయవంతంగా ముగిసిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మిగతా 2లో

### కుటుంబ సమగ్ర సమాచారంతో

# స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్

**"ధర్మేంద్ర మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.**

**రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్**

**ఒకే కార్డుతో ప్రభుత్వ పథకాలు, పౌర సేవల పర్యవేక్షణ**

**రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్ ద్వారా వివరాల సేకరణ**

**ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**వచ్చే ఏడాది జూన్ నాటికి 1.4 కోట్ల కార్డుల జారీ లక్ష్యం**

రాష్ట్రంలో సుపరిపాలన అందించే దిశగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన అడుగు ముందుకు వేసింది.

రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి, వారి సమగ్ర సమాచారంతో కూడిన స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్‌ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం' (ఎఫ్‌బీఎంఎస్) అమలు ద్వారా కుటుంబ సాధికారిత సాధించాలని ఆయన స్పష్టం చేశారు.

సచివాలయంలో ఎఫ్‌బీఎంఎస్‌పై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పౌర సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు.

ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చవచ్చని అన్నారు.

ఈ బృహత్తర కార్యక్రమానికి సాంకేతిక వెన్నెముకగా రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) ఆధ్వర్యంలోని డేటా లేక్‌ను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లను ఈ వ్యవస్థ ద్వారా అధిగమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు నిరంతరం అప్‌డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

రాష్ట్రంలో సుపరిపాలన అందించే దిశగా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సేవలను మరింత పారదర్శకంగా ప్రజలకు మిగతా 2లో

## అన్నదాతలకు మేలు చేకూర్చేలా పంచ సూత్రాలు



- వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి పరిచి.. అన్నదాతలకు ఇంకా మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను అమలు చేయబోతున్నాం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.
- కృష్ణ జిల్లా ఘంటసాలలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు.
- రైతులకు పంచ సూత్రాల ద్వారా మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అనినారు.

వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి పరిచి.. అన్నదాతలకు ఇంకా మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను అమలు చేయబోతున్నాం మిగతా 2లో

### పంచ సూత్రాల పేరిట

## రైతులను సాధికారులను చేస్తున్నాం

**మా పంచసూత్రాలు చూసి జగన్ ఏడుస్తున్నారు**

జగన్‌కు కుట్రలు, ఈర్ష్య పెరిగిపోయాయన్న మంత్రి అనగాని

కూటమి పాలనలో రైతుల సంతోషాన్ని చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శ

పంచసూత్రాలతో రైతులను ప్రపంచ మార్కెట్‌తో పోటీపడేలా చేస్తామని వ్యాఖ్య

జగన్ అండ్ కో కుట్రలు, కుతంత్రాలతో రగిలిపోతున్నారు



వైసీపీ అధినేత జగన్ కు కుట్రలు, కుతంత్రాలతో పాటు ఈర్ష్య, అసూయ కూడా పెరిగిపోతున్నాయని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు సంతోషంగా మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకే అంకితం



నెల రోజుల్లో టిమ్స్ సనత్‌నగర్ నుంచి రోగులకు వైద్య సేవలు ప్రారంభమవుతాయని అక్టోబర్ 23న ప్రభుత్వం ప్రకటించిందని.. నెల పూర్తి అయిందని..ఎప్పటిలాగే మరో తేదీ ప్రకటిస్తారా? అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎక్స్'లో ప్రశ్నించారు.

కోతల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనికి సమాధానం ఏమిటని నిలదీశారు.

నెల రోజుల్లో టిమ్స్ సనత్‌నగర్ నుంచి రోగులకు వైద్య సేవలు మిగతా 2లో

### ఈ 18 నెలల కాలంలో..

## రైతుల కోసం నిలిచిందెక్కడ?

**చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ధ్వజం**

పంటల ధరలు అత్యంత దారుణంగా పతనమైనా మీరు రైతుల వైపు కన్నెత్తి చూడటం లేదు.. ఈ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆసరా లేక పంటలను ట్రాక్టర్లతో దున్నివేసే దుస్థితికి తెచ్చారు

మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటిమీద ఉన్న చొక్కాను కూడా తీసివేసి రోడ్డు మీద నిలబెట్టారు

రైతుల కష్టాలు, బాధలు కప్పిపుచ్చి దానిపై చర్చ జరగకుండా మీరు చేస్తున్న డైవర్షన్ పబ్లిసిటీ స్టంటే 'రైతన్నా.. మీ కోసం'




రికార్డు స్థాయిలో పంటల ధరలు అత్యంత దారుణంగా పతనమైనా సీఎం చంద్రబాబు మిగతా 2లో

## అప్పులపై రేవంత్ తప్పుడు ప్రచారం



- వడ్డీలపై కాంగ్రెస్ కాకిలెక్కల డొల్లతనం బయటపడింది
- వడ్డీల లెక్కలపై అబద్ధాలు చెప్పిన రేవంత్ క్షమాపణ చెప్పాలి : కేటీఆర్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితితోపాటు గత ప్రభుత్వం చేసిన మిగతా 2లో

### కోతల ముఖ్యమంత్రి.. టిమ్స్‌పై

# సమాధానమేదీ?

**కమిషన్లు రావనే ఇవ్వడం లేదా?**

**సీఎం మాటలు నీటి మూటలు**

**వైరా నియోజకవర్గానికి ఒక్కరోజులోనే 400 కోట్ల నిధులు మంజూరు..**

విశ్రాంత ఉద్యోగి మాటలు వింటే మనస్సు చలించిపోతున్నది

వైరా నియోజకవర్గానికి రాష్ట్రప్రభుత్వం ఒక్కరోజులోనే 400 కోట్ల నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిందని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ అభివృద్ధి ఆరంభం మాత్రమేనని నిరంతరం కొనసాగుతుందన్నారు.

ఈ నియోజకవర్గంలో ఇప్పటికే 100 పడకల ఆసుపత్రికి భూమి పూజ చేశామని ఇప్పటికే రెండు స్లాబులు కూడా పూర్తి అయ్యాయన్నారు.

ఈ నియోజకవర్గంలో తనకెంతో అనుబంధం ఉందని, విడదీయరాని బంధం ఉందని ప్రతి ఊరు, ప్రతిమనిషి వారి సమస్యలు అన్నీ తనకు తెలుసు అన్నారు.

తన రాజకీయ జీవితం కూడా ఈ నియోజకవర్గ నుంచే ప్రారంభమైందని గుర్తు చేశారు.

వైరా నియోజకవర్గం ప్రజలకు తాగు సాగునీటి కోసం తాను దీక్ష ధర్నా చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, తొలిసారి కేసునమోదు కావడంతో పాటు కోర్టు కూడా వెళ్లింది ఈ నియోజకవర్గ ప్రజల కోసమేనని అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వైరాప్రాజెక్టుకు సంబంధించి లెఫ్ట్ రైట్ కెనాల్ లైనింగ్ కోసం 42 కోట్లు మంజూరు చేస్తే ఆ తర్వాత వచ్చిన 10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.



ఈ విశ్రాంత ఉద్యోగి మాటలు వింటే మనస్సు చలించిపోతున్నదని.. మూటలు, కోతలు, వాటాలు, కమీషన్ల గురించి మాత్రమే పనిచేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీకు రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల కన్నీళ్లు కనిపించడం లేదా? వేదన వినిపించడం లేదా? అని నిలదీశారు.

వైరా నియోజకవర్గానికి రాష్ట్రప్రభుత్వం ఒక్కరోజులోనే 400 కోట్ల నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిందని మిగతా 2లో

### సర్పంచ్ ఎన్నికల కోసమే

## మహిళలకు ముతక చీరలు



- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు. దమ్ముంటే పాలమూరు జిల్లాలో రోడ్లు బాగు చేయాలని సవాల్ విసిరారు.
- కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలకు దిక్కులేక కేంద్రం నిధుల కోసం కక్కుర్తి పడుతున్నారని విమర్శించారు మిగతా 2లో

## ఇకపై డబ్బు ఉండదు.. ఉద్యోగం అనేది కనుమరుగవుతుంది

సౌకర్యవంతమైన జీవితాన్ని గడపడానికి డబ్బు సంపాదించడం అవసరం ఉండదని ఎలాన్ మస్క్ నొక్కి చెప్పారు.ప్రపంచంలోని అత్యంత ధనవంతుడైన మస్క్ పని చేయడం అనేది హాబీ లాగా మారుతుందని లేదా సొంతంగా కూరగాయల తోటను ఏర్పాటు చేయడం వంటి ఒక కాలక్షేపం అవుతుందని పేర్కొన్నారు. సుమారు %వి%360 బిలియన్ డాలర్ల ఆస్తి విలువ కలిగిన ఆయన, భవిష్యత్తులో డబ్బు కూడా తన ప్రాముఖ్యతను కోల్పోతుందని అన్నారు.వాషింగ్టన్‌లో జరిగిన అమెరికన్-సౌదీ పెట్టుబడి సదస్సులో మస్క్ మాట్లాడుతూ, "పది నుండి ఇరవై సంవత్సరాలలో, పని అనేది ఒక ఐచ్ఛిక ఎంపికగా మారుతుంది. ఇది ఆటలు ఆడినట్లుగా లేదా వీడియో గేమ్స్ ఆడినట్లుగా ఉంటుంది" అని తెలిపారు."మీరు పని చేయాలనుకుంటే, అది కూరగాయలు కొనుక్కోవడం లాంటిది. మీరు దుకాణంలో కూరగాయలు కొనుక్కోవడానికి బదులు, మీ ఇంట్లోనే వాటిని పెంచుకోవచ్చు. తోటలో కూరగాయలు పెంచడం కష్టమే అయినప్పటికీ, కొందరు దానిని ఇష్టపడతారు. అలాగే, పని అనేది ఒక ఐచ్ఛిక ఎంపికగా మారుతుంది" అని ఆయన వివరించారు.సాంకేతిక పురోగతి ఇదే వేగంతో కొనసాగితే, సౌకర్యవంతమైన జీవితాన్ని గడపడానికి డబ్బు సంపాదించడం అవసరం ఉండదని ఎలాన్ మస్క్ నొక్కి చెప్పారు.అయన ఇంకా మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరినీ ధనవంతులను చేయడానికి ఒకే ఒక మార్గం ఉంది. అదే కృత్రిమ మేధస్సు మరియు రోబోట్‌లు. విద్యుత్తుకు మాత్రం పరిమితులు ఉంటాయి.

## ఉక్రెయిన్ విషయంలో అమెరికా చేస్తున్న కృషికి మేము కృతజ్ఞులం.

చూపించలేదని ట్రంప్ దుయ్యబట్టారు. జెనీవా వేదికగా అమెరికా ప్రతిపాదిత శాంతి ఒప్పందంపై చర్చలు జరుగుతున్న సమయంలో ట్రంప్ ఇలా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.రష్యా దురాక్రమణకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకు ఉద్దేశించిన అమెరికా ప్రతిపాదిత శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్, పశ్చిమ దేశాల ప్రతినిధులు స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో చర్చలు జరిపారు. యూకే, ఫ్రాన్స్, జర్మనీ జాతీయ భద్రతా సలహాదారులతో మొదటి దఫా చర్చలు ముగిశాయని ఉక్రెయిన్ బృందానికి నాయకత్వం వహిస్తున్న అధ్యక్ష భవనం చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆండ్రీ యర్మాక్ ఎక్స్‌లో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ సోషల్ మీడియా ట్రుత్ వేదికగా స్పందిస్తూ.. గతంలోనే అమెరికా, ఉక్రెయిన్‌కు బలమైన నాయకత్వం ఉండి ఉంటే ఈ యుద్ధం జరిగేది కాదు. ఇప్పుడు యుద్ధం ముగింపు కోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాలకు ఉక్రెయిన్ చూపిస్తున్న కృతజ్ఞత శూన్యం. ఉక్రెయిన్ కోసం మేము ఇంత చేస్తున్నా జెలెన్‌స్కీ మాత్రం మా మద్దతు ఇవ్వడం లేదు. అలాగే, రష్యాపై మేము ఆంక్షలు విధించి దారికి తెస్తుంటే యూరప్ మాత్రం మాస్కో నుంచి చమురు కొనుగోలు చేస్తోంది అంటూ తీవ్ర విమర్శలు చేశారుమరోవైపు.. ట్రంప్ విమర్శల నేపథ్యంలో జెలెన్ స్కీ స్పందించారు. సోషల్ మీడియా వేదికగా అధ్యక్షుడు ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఉక్రెయిన్ విషయంలో అమెరికా చేస్తున్న కృషికి మేము కృతజ్ఞులం.

## బంగ్లాలో భూకంపం 10 మంది మృతి

పాటు పలు భవనాలు నేలమట్టమయ్యాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 5.7గా నమోదైంది.ఉదయం బంగ్లాదేశ్ ని భూకంపాలు కుదిపేశాయి. సెంట్రల్ బంగ్లాదేశ్ ప్రాంతంతో పాటు రాజధాని ఢాకా నగరంలో పలు చోట్ల భూమి కంపించడంతో పెద్ద ఎత్తున భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ భూకంపంలో చిక్కుకొని దాదాపు 10 మంది వరకూ ప్రజలు మరణించారని అధికారులు తెలిపారు. దీంతో ?అక్కడి ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలను ప్రారంభించింది. ఈ భూకంపంలో దాదాపు 14 భవనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఢాకా జిల్లా యంత్రాంగం తెలిపింది. వాటి సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని పేర్కొంది.ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ లో మరోసారి భూకంపం వచ్చే అవకాశాలు ఉన్నాయని బంగ్లాదేశ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అహ్మద్ అన్సారీ తెలిపారు. ఇప్పుడు వచ్చిన భూకంపం రాబోయే భారీ భూకంపానికి సూచికగా పరిగణించాలన్నారు. దాని కనుగుణంగా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోకపోతే భారీ నష్టం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

## కోటిసంతకాల సేకరణ విజయవంతం..

## టిడిపి అవినీతి చాలా పెద్దది

తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన పార్టీలకు అతీతంగా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని చెప్పారు. టీడీపీకి ఓటు వేసిన వారు, ఆ పార్టీ సానుభూతిపరులు కూడా కోటి సంతాకాల్లో భాగమయ్యారని పేర్కొన్నారు. పేదవర్గాల పిల్లలు డాక్టర్లు కావాలన్న కలలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూపం ఇచ్చిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకు వచ్చింది. చాలా చోట్ల 60-70 శాతం పనులు పూర్తయ్యాయి. పేద పిల్లలు డాక్టర్లు అవుతారని ప్రజలు ఆశించారని పెద్దిరెడ్డి తెలిపారు.మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజి పై కుక్కలు మొరుగుతూ ఉంటాయి. రూ.70కోట్లు పైగా ఖర్చు చేశారు ఇప్పటి వరకు రూ. 27 కోట్లు బిల్లులు చెల్లించారు అని వ్యాఖ్యానించారు. టిడిపి ప్రభుత్వం చేసే అవినీతి చాలా పెద్దది. దానిపై దృష్టి మళ్లించడానికి మాపై బురద చల్లుతున్నారు. సర్పంచ్ నుంచి కిందిస్థాయి నాయకులు కూడా విమర్శలు చేసే స్థితికి చేరుకున్నారు అని మండిపడ్డారు. జిల్లాలో తమ గురించి ఎవరిని అడిగినా తాము చేసిన సేవల గురించి చెబుతారని ఆయన పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వం పూర్తిచేయాలి. పేద వర్గాల పిల్లలు డాక్టర్లు అయ్యేందుకు ప్రభుత్వాలు సహకరించాలని పెద్దిరెడ్డి అన్నారు.

## అన్నదాతలకు మేలు చేకూర్చేలా పంచ సూత్రాలు

అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.కృష్ణ జిల్లా ఘంటసాలలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. రైతులకు పంచ సూత్రాల ద్వారా మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అనినారు. అందులో భాగంగా రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. నేటి నుంచి నవంబరు 29 వరకు అధికారులు ప్రతి రైతు ఇంటి గుమ్మం తొక్కుతారన్నారు. వారికి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.డిసెంబరు 3 నుంచి ప్రతి రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. అందులో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ సహకారం, రైతులకు అవగాహన కార్యక్రమాలు పరధాన అజెండాగా ముందుకు సాగుతున్నామన్నారు. వ్యవసాయ, ఉద్యాన, పట్టు, ఆక్వా, పాడి, పౌల్ట్రీ, గొర్రెల పెంపకందారులందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు ఇప్పటికే దిశా నిర్దేశం చేశామన్నారు. 17 నెలలుగా రైతుల్ని, వ్యవసాయాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందన్నారు.

## అప్పులపై రేవంత్ తప్పుడు ప్రచారం

అప్పులపై పదేపదే చెబుతున్న 'కాకి లెక్కల' డొల్లతనం కాగ్ నివేదిక ద్వారా మరోసారి పూర్తిగా బట్టబయలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాగ్ అక్టోబర్ నివేదికలో రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు, అప్పులు.. వాటికి కడుతున్న వడ్డీల లెక్కలను స్పష్టంగా పేర్కొందన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ పదేపదే అప్పులపై కాకి లెక్కలు చెప్తోందని తేలిపోయిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడానికే ప్రభుత్వ ఆదాయం, కొత్త అప్పులు సరిపోతున్నాయంటూ కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని కాగ్ తాజా లెక్కలు పూర్తిగా కొట్టిపారేశాయని ఆయన ధ్వజమెత్తారు. ప్రతి నెలా రూ. 6,000 నుంచి రూ.7,000 కోట్లు వడ్డీల కోసమే చెల్లిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పదేపదే చెబుతున్నారని విమర్శించారు. కానీ కాగ్ ఇచ్చిన తాజా నివేదిక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధాల పైన మరోసారి చెంపదెబ్బ లాంటి వాస్తవాలను బయటపెట్టిందని కేటీఆర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో మండిపడ్డారు.

## సర్పంచ్ ఎన్నికల కోసమే మహిళలకు ముతక చీరలు

మహబూబ్‌నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు. దమ్ముంటే పాలమూరు జిల్లాలో రోడ్లు బాగు చేయాలని సవాల్ విసిరారు. నారాయణపేటలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలకు దిక్కులేక కేంద్రం నిధుల కోసం కక్కుర్తి పడుతున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని ఆరోపించారు. చిత్తశుద్ధి ఉంటే సర్పంచుల పదవీకాలం పూర్తికాగానే ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొన్నారు.ప్రభుత్వం చేతకానితనం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన రూ. 3 వేల కోట్లు పంచాయతీల నిధులు ఆగిపోయాయని వెల్లడించారు. ఆ నిధుల కోసమే కాంగ్రెస్ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే ఆలోచన చేస్తోందని అన్నారు.ఎన్నికల కోసం కాంగ్రెస్ తీరు చూస్తే నవ్వొస్తుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు, 2024 సర్వే ప్రకారం వార్డ్ మెంబర్స్ రిజర్వేషన్లు నిర్వహించడం విచారకరమని పేర్కొన్నారు.

## మీరొచ్చాకే సమస్యలు: కులం పంచాయితీపై మాజీ మంత్రి స్ట్రాంగ్ కౌంటర్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే శెట్టి బలిజ కులానికి సమస్యలు వచ్చాయని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు అన్నారు.శెట్టి బలిజ కులంపై మంత్రి వాసంశెట్టి సుభాశ్ చేసిన వ్యాఖ్యలకు ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వాసంశెట్టి సుభాశ్‌కు విషయ పరిజ్ఞానం లేదన్నారు. కులంపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండాలన్నారు. ఆరోపణలు నిరూపించాలని లేనిపక్షంలో శెట్టిబలిజ కులానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి శెట్టి సుభాశ్ చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్నారని విమర్శించారు. సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్లు సృష్టించి శెట్టి బలిజ కులాన్ని తిడుతున్నారని మండిపడ్డారు. కులానికి ఎవరు ఏం చేశారో చర్చించేందుకు తాను సిద్ధమని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు సవాల్ విసిరారు.కాగా శెట్టిబలిజ కులానికి మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు అన్యాయం చేశారని మంత్రి వాసంశెట్టి సుభాశ్ ఆరోపించారు. సొంత కులంపై మెమో ఎందుకు తీసుకురావాలని ప్రశ్నించారు. గీత ఉపకులాలను చెల్లుబోయిన వేణు పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. వేషధారణ చేశారు తప్ప ఏమీ చేయలేదని మంత్రి వాసంశెట్టి సుభాశ్ విమర్శించారు.

# కుటుంబ సమగ్ర సమాచారంతో స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్

చేరవేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక విప్లవాత్మకమైన అడుగు ముందుకు వేసింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి, వారి సమగ్ర సమాచారంతో కూడిన 'స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్'ను జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. 'ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం' (ఎఫ్‌బీఎంఎస్) అమలు ద్వారా కుటుంబ సాధికారిత సాధించాలని ఆయన స్పష్టం చేశారు.సచివాలయంలో ఎఫ్‌బీఎంఎస్‌పై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పౌర సేవలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి, ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చవచ్చని అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సాంకేతిక వెన్నెముకగా రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) ఆధ్వర్యంలోని డేటా లేక్‌ను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇతర శాఖలు కూడా వాడుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ ఫ్యామిలీ కార్డులను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ కార్డులో దాదాపు 25 రకాల వివరాలతో పాటు 'పీ4' లాంటి అంశాలను కూడా పొందుపరచాలని సూచించారు. కుటుంబంలోని సభ్యుల వ్యాక్సినేషన్ వివరాలు, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ పత్రం, పౌష్టికాహార స్థితి, రేషన్ కార్డు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, వృద్ధులు, వితంతువులకు అందే పెన్షన్ల వరకు అన్ని వివరాలను ఈ కార్డు ద్వారా ట్రాక్ చేసేలా వ్యవస్థను రూపొందించాలని అన్నారు.కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాలకు మాత్రమే ఈ వ్యవస్థను పరిమితం చేయవద్దని, పౌరులకు సంబంధించిన స్టాటిక్, డైనమిక్ డేటాను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ, వారి జీవితంలోని ప్రతి దశలో ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లను ఈ వ్యవస్థ ద్వారా అధిగమించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు నిరంతరం అప్‌డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా పటిష్టమైన వ్యవస్థను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి, జూన్ నాటికి కార్డుల పంపిణీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్థిక, వైద్యారోగ్య, గ్రామవార్డు సచివాలయ, పురపాలక, ప్రణాళికా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంను అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సోమవారం సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాలు, పౌర సేవలు, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని ఆయన స్పష్టం చేశారు. దీనికి సంబంధించి స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలని సీఎం అధికారులకు సూచించారు. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు , స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలని సీఎం అన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు.సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు.

# ఈ 18 నెలల కాలంలో.. రైతుల కోసం నిలిచిందెక్కడ?

రైతుల వైపు కన్నెత్తి చూడటం లేదని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. "మీ కారణంగా నెలకొన్న దారుణమైన పరిస్థితులను తట్టుకోలేక.. ప్రభుత్వం నుంచి ఏమాత్రం ఆసరా లేక.. రైతులు తాము వేసిన పంటలను తామే ట్రాక్టర్లతో దున్నివేసే పరిస్థితులు తెచ్చారు.." అంటూ చంద్రబాబుపై ధ్వజమెత్తారు. "మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటిమీద ఉన్న చొక్కాను కూడా తీసివేసి వారిని రోడ్డు మీద నిలబెట్టి, ఇప్పుడు వారు కాలర్ ఎగరేసుకునేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలుకుతూ ఎండమావులు చూపిస్తారా? రైతుల కష్టాలు, బాధలు కనిపించనివ్వకుండా, దీని మీద చర్చ జరగకుండా ముసుగు వేసి మీరు చేస్తున్న డైవర్షన్ పబ్లిసిటీ స్టంటే 'రైతన్నా.. మీకోసం" కార్యక్రమం" అని స్పష్టం చేశారు. 'అసలు ఈ 18 నెలల కాలంలో రైతుల కోసం మీరు ఎప్పుడు నిలబడ్డారు? ఎక్కడ నిలబడ్డారు? ఈ సంక్షోభానికి రైతులే కారణమన్నట్టుగా వారి మెడల్లపై దాడి చేయడానికే మీరు ఎంచుకున్న ఎత్తుగడ కాదా ఇది?.." అంటూ సీఎం చంద్రబాబును సూటిగా ప్రశ్నిస్తూ ఆదివారం తన 'ఎక్స్' ఖాతాలో వైఎస్ జగన్ పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే.. మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, విదేశీ పర్యటనలు, వీకెండ్ హైదరాబాద్ యాత్రలతో మీ దుబారాలకు, రాజకీయ కక్షలతో తప్పుడు కేసులు నడపడానికి మీరు ఎంచుకున్న మీ లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే మీ ఎల్లో‌మీడియా, మీ తొట్టి గ్యాంగ్‌కి.. ఇలా వీరందరికీ కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు. కానీ రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రాదా? వ్యవసాయ రంగాన్ని ఉద్ధరిస్తున్నామన్నట్టుగా 10 వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పగా మీ మీడియాలో రాయించుకుంటున్నారు. కానీ అదే నోటితో 10 మంది కలెక్టర్లకు ఫోన్ చేసి వారికి నిధులు కేటాయించి రైతులకు మంచి రేట్లు వచ్చేలా చేయమని ఎందుకు చెప్పలేకపోయారు? ధరలు పతనమై దీన స్థితిలో ఉన్న రైతన్నను ఆదుకునేందుకు ధరల స్థిరీకరణకు వెంటనే డబ్బులు మంజూరు చేసి రైతులకు భరోసా కల్పించే చర్యలు ఎందుకు చేపట్టడం లేదు? ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తి ధరలు దారుణంగా పడిపోయినా.. మీరు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ధాన్యం, కందులు, మినుములు, పెసలు, సజ్జలు, మిర్చి, పొగాకు, ఉల్లి, టమోటా, కోకో, చీనీ, మామిడి ధరలు పడిపోయినా మీకు పట్టనట్టే వ్యవహరించారు. ఈ 18 నెలల కాలంలో దాదాపు 16 సార్లు ప్రకృతి విపత్తుల వల్ల రైతులు నష్టపోతే కనీసం ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతులకు ఏ కష్టం వచ్చినా ఒక ముఖ్యమంత్రిగా మీరు స్పందించి ఆదుకున్న సందర్భం ఏమీ లేదు. రైతులు, వారి తరఫున మేం పోరాటాలు చేస్తే, దాన్ని డైవర్ట్ చేయడానికి ఎదురుదాడి చేస్తారు. రైతులను పరామర్శించేందుకు వెళ్తే అన్యాయంగా కేసులు పెడతారు. రైతులను ఆదుకుంటామంటూ మీరు హడావుడి ప్రకటనలు చేస్తారు. తీరా ఆచరణలో ఏమీ చేయరు. ఏమీ ఉండదు. మిర్చి, పొగాకు, మామిడి, ఉల్లి పంటల విషయంలో మీరు చేసింది ఇదే. మా ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసా, గ్యారంటీలను.. మీ దుర్మార్గ పాలనతో పూర్తిగా తొలగించడమో, నిర్వీర్యమో చేశారు. ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. తుపాను సహా ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన, బీమా పరిధిలో లేని లక్షల మంది రైతులకు ఏం చేస్తారో చెప్పడంలేదు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? పోనీ నిన్నటి తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పడం లేదు. ఎన్నికల్లో రైతులకు అరచేతిలో వైకుంఠం చూపించారు. పీఎం కిసాన్ కాకుండా ఏడాదికి రూ.20 వేలు అన్నదాతా సుఖీభవ కింద ఇస్తామన్నారు. ఈ రెండేళ్లకు రూ.40 వేలకు గానూ ఇచ్చింది కేవలం రూ.10 వేలే. ఆర్బీకేలు, ఈ-క్రాప్, సీఎం యాప్, పొలం వద్దే పంట కొనుగోలు.. ఇలా అన్నీ నిర్వీర్యం. చివరకు ఎరువులు కూడా రైతులు బ్లాక్‌లో కొనుగోలు చేసుకునే దుస్థితికి తీసుకువచ్చారు. రైతుల బతుకులు దళారీల పాలు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో మీ మోసాలను, మీ వంచనను ప్రశ్నిస్తూ, మీ నిర్లక్ష్యాన్ని కడిగేస్తూ మీ కాలర్, మీ పార్టీ వాళ్ల కాలర్ పట్టుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని మరిచిపోవద్దు చంద్రబాబు గారూ!

# పంచ సూత్రాల పేరిట రైతులను సాధికారులను చేస్తున్నాం

ఉండటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.ప్రభుత్వం రైతుల సాధికారత కోసం 'పంచసూత్రాలు' అమలు చేస్తుంటే, వారి మంచిని చూడలేక జగన్ ఏడుస్తున్నారని ఆయన మండిపడ్డారు. జగన్ పాలనలో రైతులకు అండగా నిలిచిన దాఖలాలు లేవని, వారిని ఆత్మహత్యల వైపు నెట్టారని ఆరోపించారు. రైతుల ఆత్మహత్యలే ఆయన పాలనకు నిదర్శనమని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న పంచసూత్రాల ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామని అనగాని భరోసా ఇచ్చారు. రైతులు తాము పండించిన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో పోటీ పడే స్థాయికి ఎదుగుతారని ధీమా వ్యక్తం చేశారు. రైతుల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుతుంటే, జగన్ ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.పంచ సూత్రాల పేరుతో రాష్ట్రంలోని రైతులను సాధికారులను చేస్తున్నామని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.కూటమి ప్రభుత్వ నిర్ణయం వల్ల రైతులు తమ ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్ తో పోటీ పడతారన్నారు. రైతుల బాగు చూడలేక జగన్ పంచ సూత్రాలపై ఏడుస్తున్నారన్నారు. జగన్ కు కుట్రలు, కుతంత్రాలతో పాటు ఈర్ష్య, అసూయలు కూడా పెరిగిపోతున్నాయని విమర్శించారు. కూటమి పాలనలో రైతులు సంతోషంగా ఉంటే జగన్ ఓర్వలేపోతున్నారని ఆరోపించారు. వైసీపీ పాలనలో ఆత్మహత్యలే రైతులకు శరణ్యం అయ్యాయని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఏపీ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అండ్ కోకు కుట్రలు, కుతంత్రాలతో పాటు కుళ్లు, ఈర్ష్య, అసూయలు బాగా పెరిగిపోతున్నాయని ఎద్దేవా చేశారు.అమరావతి వేదికగా మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా ఉంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. పంచ సూత్రాల పేరుతో తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు మంత్రి అనగాని సత్యప్రసాద్.తమ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి అసూయతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని దెప్పిపొడిచారు. జగన్ రెడ్డి పాలనలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యమయ్యాయని విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏడాదికి సగటున 700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం చంద్రబాబు తన విజనరీతో రైతులకు పంచ సూత్రాలను అందిస్తున్నారని చెప్పుకొచ్చారు. పంచ సూత్రాల ద్వారా రైతులు తమ ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌తో పోటీ పడతారని వివరించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రైతులు రారాజులుగా మారతారని చెప్పుకొచ్చారు. దీన్ని తట్టుకోలేకే జగన్ పంచ సూత్రాలపై పడి పడి ఏడుస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉగ్రవాదం అణచివేత, వాతావరణ మార్పులు, విపత్తుల నిర్వహణ, ప్రపంచ దేశాల మధ్య సమన్వయం- పరస్పర సహకారం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి విషయాలపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇవి మానవాళికి పెద్ద సవాలుగా పరిణమించాయని అన్నారు. ఈ రంగంలో ప్రపంచ సహకారాన్ని బలోపేతం చేయడానికి, తన 2023 జీ20 అధ్యక్షతన జరిగిన డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యకు ప్రాధాన్యత ఇచ్చినం దుకు దక్షిణాఫ్రికాను ప్రశంసించారు.విపత్తులు మానవాళికి పెద్ద సవాలుగా మారుతున్నాయని, ఈ సంవత్సరం కూడా మెజారిటీ దేశాలను తీవ్రంగా ప్రభావితం చేశాయని చెప్పారు. ఈ సంఘటనలు- విపత్తులను ఎదుర్కోవడంపై అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోన్నాయని అన్నారు. ఈ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిం చడానికి డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేశామని, ఈ ముఖ్యమైన అజెండాకు ప్రాధాన్యత ఇచ్చినందుకు దక్షిణాఫ్రికాను అభినందిస్తున్నానని చెప్పారు.

# పిచ్చిపిచ్చిగా మాట్లాడితే పుచ్చ లేచిపోతుంది

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన తండ్రి వయసు వారని ఇన్నాళ్లు తాను ఏమి అనలేదని కానీ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడితే ఊరుకునేది లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు.తనను ఉద్దేశించి పుచ్చువంకాయ, సచ్చు వంకాయ అని నిరంజన్ రెడ్డి మాట్లాడుతున్నారట.. ఇన్నాళ్లు మీ వయసుకు గౌరవించాను. ఇంకో సారి నాపై పిచ్చి పిచ్చిగా మాట్లాడితే పుచ్చ లేచిపోతుందని ఘాటుగా హెచ్చరించారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఇవాళ వనపర్తిలో మీడియాతో మాట్లాడిన కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. మనుషులను పెట్టించి నాపై మాట్లాడిస్తున్నా చాలా రోజులుగా మౌనంగా ఉన్నాను. నా పని నేను చేసుకుంటూ వెళ్తుంటే ఇష్టమొచ్చినట్లు మాట్లాడొద్దు. ఒళ్లు దగ్గర పెట్టుకుని చేసిన ఆరోపణలపై సమాధానాలు ఇవ్వాలన్నారు. నా గురించి మీకేం తెలుసని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, అక్రమాల వల్ల వనపర్తి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని నిరంజన్ రెడ్డి అవినీతి గురించి కేసీఆర్ కు తెలియదా? లేదా ఈ అవినీతి కేసీఆర్ వరకు వెళ్లకుండా హరీశ్ రావు కాపాడారా అని నిలదీశారు. నిరంజన్ రెడ్డి అవినీతి కేసీఆర్ కు ఇప్పటి వరకు తెలియదనే తాను అనుకుంటున్నానని ఇవాళ మీడియా ముఖంగా నిరంజన్ రెడ్డి అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకువెళు తున్నానని ఇక్కడ ఏ చిన్న పిల్లాడిని కదిలించినా నిరంజన్ రెడ్డి ఆరాచకలు చెబుతున్నారని అన్నారు.నిరంజన్ రెడ్డి లాంటి నాయకులను ప్రజలమీద రుద్ది ఉద్యమకారులను ఇబ్బంది పెట్టడం ఎందుకని కవిత ప్రశ్నించారు. నిరంజన్ రెడ్డి లాంటి మనుషులు రాజకీయాల్లో ఉండకూడదన్నారు. నిరంజన్ రెడ్డి బీసీలు, ఉద్యమకారులపై పెట్టిన కేసుల గురించి బాధితులు చెప్పుకుంటూ బాధితులు ఏడుస్తున్నారన్నారు. ఒక్కసారి మంత్రి అయిన నిరంజన్ రెడ్డి మూడు ఫామ్ హౌస్ లు కట్టుకున్నారని ఇందులో అసైండ్ భూములు కూడా ఉన్నాయని, కృష్ణా నది కాలువ ఆయన ఫామ్ హౌస్ లోనుంచి వెళ్తోందని చెబుతున్నారన్నారు.ఈ బీఆర్ఎస్ తో తనకు సంబంధం లేదని అయినా ఉద్యమాకారులు ఆ పార్టీలో ఉండలేక మింగలేక చస్తున్నారని చెప్పారు.నిరంజన్ రెడ్డి స్థానిక తహాశీల్దార్ కార్యాలయాన్ని కాలబెదుతుంటే కూడా చూస్తూ ఉండిపోయారట. ఈ విషయం నిజంగా కేసీఆర్ కు తెలిసి కూడా మౌనంగా ఉంటే మాత్రం ఇది వంద శాతం తప్పు అవుతుందన్నారు. ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని ఇంక ఘోరంగా మిమ్మల్ని ఓడించాల్సిందన్నారు. ప్రజా సమస్యలపై నేను మాట్లాడుతుంటే మీకెందుకు భయం అవుతోందని మండిపడ్డారు. భూదహానికి, ధనదాహానికి హద్దు ఉండాలి కదా అన్నారు. నిరంజన్ అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మీ మధ్య ఉన్న అవగాహన ఏమిటి అని ప్రశ్నించారు. హరీశ్ రావు మనిషి కావడం వల్లే నిరంజన్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తాను బలంగా నమ్ముతున్నానన్నారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి చేసిన అవినీతికి వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు కోలుకోలేని దెబ్బపడిందని వ్యాఖ్యలు చేశారు. ఆయన మూడు నాలుగు ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని.. చెప్ప లేనంత అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎమ్మార్వో ఆఫీస్‌ను కాల్చేస్తే కూడా ప్రజలు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని.. ఎదురు తిరిగిన 32 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపారంటూ మాజీ మంత్రిపై ఫైర్ అయ్యారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకే అంకితం

ప్రారంభమవుతాయని అక్టోబర్ 23న ప్రభుత్వం ప్రకటించిందని.. నెల పూర్తి అయిందని..ఎప్పటిలాగే మరో తేదీ ప్రకటిస్తారా? అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు 'ఎక్స్'లో ప్రశ్నించారు. కోతల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీనికి సమాధానం ఏమిటని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో గప్పాలు కొట్టడం తప్ప, టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి చేస్తున్న కృషి శూన్యమని పేర్కొన్నారు.టిమ్స్ ఆసుపత్రుల ప్రారంభంపై రెండేళ్లుగా డేట్లు, డెడ్ లైన్లు మార్చడం తప్ప చేస్తున్నదేం లేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు చూస్తే తనికెళ్ల భరణి చెప్పే కవిత్వం లాగే ఉందని.. చెల్లికి పెళ్లి.. జరగాలి మళ్లీ మళ్లీ అన్నట్లు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ భూములను తెగనమ్మడంపై ఉన్న శ్రద్ధ, ప్రజలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రుల మీద లేకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీ నగర్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనుల విషయంలో ప్రభుత్వ తీరు చూస్తే నత్త కూడా ఆత్మహత్య చేసుకుంటుందని తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ మంత్రుల మాటలు కోటలు దాటితే, ఆచరణ గడప కూడా దాటదని చెప్పడానికి టిమ్స్ ఆస్పత్రులే నిదర్శనమని పేర్కొన్నారు. ఆసుపత్రుల నిర్మాణాలు పూర్తి చేయకుండా, పేదలకు వైద్యం అందించకుండా క్రిమినల్ ఈ దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం నెగ్లిజెన్స్‌కు పాల్పడుతున్నదని తెలిపారు. కమీషన్ల కోసం రెండేళ్లుగా పనులు పూర్తిచేయకుండా, వైద్య సేవలు అందకుండా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ మీద నోరుపారేసుకోవడం మానేసి, రాజకీయ కక్ష సాధింపు చర్యలను పక్కనపెట్టి టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పైసా పైసా పోగు వేసి ప్రజాసంక్షేమం కోసం కృషి చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అంకితం అని దోపిడీదారులను దళారులను దగ్గరకు రానివ్వమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు వైరా నియోజకవర్గంలో రూ.400 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. 2047 సంవత్సరం కల్లా తెలంగాణ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదుగుతుందని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఒక గేమ్ చేంజర్ అని, విద్యతోనే సామాజిక మార్పు జరగడంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా వైరా నియోజకవర్గంలో 20 ఎకరాల లో 200 కోట్లతో స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ స్కూలులో విద్యాబోధన చేసే ఉపాధ్యాయులు కూడా అందులోని నివాసం ఉండేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తామన్నారు.బహుశా భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి స్కూళ్ల నిర్మాణం చేపట్టలేదని ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గొప్పతనమన్నారు. వైరా నియోజకవర్గంలో చేపడుతున్న ఈ స్కూలు నిర్మాణం కోసం ఇప్పటికే కలెక్టర్ ఖాతాలో 30 కోట్ల నిధులను జమ చేశామని ప్రతి 15 రోజులకు ఒకసారి నిధులు విడుదల చేస్తామన్నారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన ఆనాటి బిఆర్ఎస్ పాలకులు రెసిడెన్షియల్ స్కూళ్లలో డైట్, కాస్మోటిక్ చార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని సరైన పోషకాహారం కూడా అందలేదన్నారు.

# నకిలీ బెల్లం ప్రాణాలతో చెలగాటం!??







**- రాజాం వై జంక్షన్ లో నకిలీ బెల్లం గుట్టురట్టు.**
**- హానికర రసాయనాలే నకిలీ బెల్లం ముడి సరుకులు**
**- చోద్యం చూస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు.**
**- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బెల్లం వ్యాపారస్తులు.**

**బుచ్చయ్యపేట ప్రజలకు చేరువ ప్రతినిధి**

సాధారణంగా రైతులు తయారుచేసే బెల్లం ఉపయోగిస్తే ఆరోగ్యానికి హానికరం కాదని ప్రతి ఒక్కరూ భావిస్తారు. ఇదే అదునుగా భావించి కొంతమంది అక్రమార్కులు నకిలీ బెల్లాన్ని రసాయనాలతో తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు కానీ సంబంధిత ఆహార భద్రత అధికారులు సైతం స్పందించకపోవడం గమనారహం. బెల్లం ఆరోగ్యానికి చాలా మంచిది. నేరుగా తినటం, బెల్లంతో తయారైన ఆహార పదార్థాలు తీసుకోవటం వల్ల శరీరానికి ఐరన్ తో పాటు పలు పోషకాలు లభిస్తాయి అంటూ వైద్యులు చెబుతున్నారు అయితే పచ్చగా కనిపించిందల్లా బెల్లం కాదు. అది కేవలం తీయగా ఉంటుందంతే... అసలు బెల్లాన్ని చెరుకుతో తయారుచేయటం ఎపుడో మానేశారు. నాసిరకం థర్డ్ గ్రేడ్ పంచదారలో కెమికల్స్, హానికర రంగులు కలిపి బహిరంగంగానే తయారు చేసి టన్నులకొద్దీ బెల్లాన్ని మార్కెట్లో అమ్మేస్తు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. తాజాగా బుచ్చయ్యపేట మండలం రాజాం వై జంక్షన్ లో విశాలాంధ్ర ప్రతినిధి నిఘాలో ఈ ఆసక్తి కరమైన నిజాలు వెలుగుచూశాయి. బెల్లాన్ని చెరుకుతో తయారు చేస్తారనే విషయం అందరికి తెలిసిందే. కానీ రాజాం వై జంక్షన్లో పంచదారనే బెల్లంగా మార్చేస్తున్నారు. చెరుకును సాగు చేసి దాని నుంచి జ్యూస్ తీసి, కాచి తయారు చేసే ఒరిజినల్ బెల్లం అసలు మార్కెట్లో దొరకటం ఒకప్పటి మాట. ప్రస్తుత బహిరంగ మార్కెట్లో ఇప్పుడు అంతా పంచదారతో తయారైన బెల్లాన్ని ఎక్కువగా విక్రయిస్తున్నారు. ఇతర ప్రాంతాలలో షుగర్ ఫ్యాక్టరీ నుండి నాసిరకం అంటే తర్డ్ గ్రేడ్ పంచదార హెూల్సేల్ గా తీసుకువచ్చి ఆ పంచదార పాకంలో రంగులు, రసాయనాలు వేసి ఈ కృత్రిమ బెల్లాన్ని తయారు చేస్తున్నారు. పసుపు రంగులో ఉంటె ఒకరేటు , కాఫి రంగులో ఉంటె ఆర్గానిక్ బెల్లం అంటూ రకరకాలుగా మాయ మాటలు చెప్పి సొమ్ముచేసుకుంటున్నారు .లక్షల్లో చేతులు మారుతున్న నకిలీ బెల్లం వ్యాపారం మండలంలోని రాజాం వై జంక్షన్ లో కేబి రోడ్డు ఆనుకొని ఉన్న రైస్ మిల్ మాటున ఈ నకిలీ బెల్లం పెద్దఎత్తున తయారవుతుంది. అసలు బెల్లాన్ని కొద్ది మొత్తంలో తీసుకుని.. దానికి ఎక్కువ పాళ్లలో కాల్షియం కార్బొనేట్, సోడియం బైకార్బొనేట్ వంటి రసాయనాలను కలుపుతున్నారు. కల్తీ బెల్లం బరువు ఎక్కువయ్యేందుకు కాల్షియం కార్బొనేట్ ను, దానికి రంగునిచ్చేందుకు సోడియం బైకార్బొనేట్ ను కలుపుతున్నారు. పండుగ సీజన్లు, పెళ్లిళ్లు రావటంతో టన్నులకొద్దీ ఈ నకిలీ బెల్లం మార్కెట్ లో చలామణి చేస్తూ వ్యాపారులకు లక్షల రూపాయలు కాసుల పంట కురిపిస్తుంది. సామాన్యుల క్యాన్సర్ కారకం ఈ బెల్లం...అసలు బెల్లం శరీరానికి మంచి చేస్తుంది. అయితే ఈ కల్తీబెల్లం హానికలిగిస్తుంది. బెల్లంలో కాల్షియం, ఫాస్ఫరస్, ఇనుము, పొటాషియం, జింక్, విటమిన్ బీ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. అవి మన ఒంట్లోని మలినాలను తీసేసి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే రసాయనాలు, కృత్రిమ రంగులతో తయారైన బెల్లం నిత్యం శరీరంలోకి వెలితే క్యాన్సర్ తో పాటు జీర్ణవ్యవస్థ దెబ్బతింటుంది. మరోవైపు ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ నకిలీ బెల్లం తయారీదారులపై కేసులు నమోదు చేస్తున్నామంటున్నారు. వీటి తయారీలో మోతాదుకు మించి రంగులు, రసాయనాలు వాడుతున్నామని బెల్లం తయారీదారులే అంగీకరిస్తున్నారు. కాగా, తయారుదారులు చెరుకుతో బెల్లాన్ని తయారు చేస్తున్నట్లు బిల్డప్ ఇచ్చేందుకు కొన్ని చెరకుగడలను తయారీ కేంద్రాల వద్ద ఉంచుతున్నారు. దీంతో కొనుగోలు దారులు సైతం బెల్లంతో తయారైనవనే భ్రమతో నకిలీ బెల్లంతో తయారైన వస్తువులనే కొనుగోలు చేస్తున్నారు. నకిలీ బెల్లాన్ని గుర్తించడం ఎలా...? ఇలా నకిలీ బెల్లంతో మార్కెట్లో లక్షల రూపాయల వ్యాపారం జరుగుతుంది. అయితే రంగుచూసి దీన్ని కొనుగోలు చేయటంకంటే ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి నమ్మకమైన వ్యక్తుల వద్ద దీన్ని కొనుగోలు చేయటం అవసరం అని నిపుణులు సూచిస్తున్నారు. బెల్లం గడ్డను నీళ్లలో వేస్తే కరిగిపోతుంది. కింద వ్యర్థం ఎక్కువగా మిగిలితే అది ఖచ్చితంగా నకిలీ దేనని గుర్తించాలి. కావట్టి బెల్లం తీయగానే ఉన్నా అది నకిలీ దైతే విషంతో సమానమని గుర్తించుకోవాలి.

# ఊర్లోవ లో రెవెన్యూ సర్వే ప్రారంభం

**రావికమతం ప్రజలకి చేరువ ప్రతినిధి**





ఎట్టకేలకు ప్రజల పోరాటంతో రెవెన్యూ అధికారులు సర్వే ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా వి మాడుగుల మండలం ఊర్లోవ రెవిన్యూ పరిధిలో రావికమతం మండల పరిధిలో కొవ్వు గుంట. బుడ్డి బంద. కోమ్మరి. మత్స్య పురం 222 మంది రైతులు 345 ఎకరాలు భూములు జీడి మామిడి తోటలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. 2012-13 సంవత్సరంలో డి పట్టాలు ఇచ్చారు. వెబ్లాంట్ రికార్డులు ఈ రెవెన్యూ విలేజ్ నమోదు కాకపోవడంతో. ప్రభుత్వం ఇచ్చిన వ్యవసాయ సంక్షేమ పథకాలు ఏమి కూడా అందలేదు ఉర్లోవ రెవిన్యూ విలేజ్ నెంబర్55 బెడ్లాండ్ రికార్డులో నమోదు కాలేదు. ఈ విషయంపై కోమి రి ఆదివాసి రైతులు పేదలు దళితులు గత 10 సంవత్సరాలుగా అనేక ఆందోళన నిర్వహించాం. ఈ మధ్యకాలంలో సీసీఎల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ విజయలక్ష్మికి స్వయానా ఉర్లోవ రెవిన్యూ వెబ్ ల్యాండ్ రికార్డులు నమోదు చేయాలని. వింత పత్రం ఇవ్వడం జరిగింది. సెప్టెంబర్ నెలలో ఊరుతాడుతో ఆదివాసి గిరిజనులు వ మ్మలి. కుమిరి గ్రామంలో ఆందోళన చేయగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ వారు తేదీ 27-9-2025 జాయింట్ కలెక్టర్ చైర్మన్గా. నర్సీపట్నం. అనకాపల్లి రెవెన్యూ డివిజన్ అధికారులు. వి మాడుగుల రెవిన్యూ అధికారి అసిస్టెంట్ సర్వే చేసేందుకు రెవిన్యూ రికార్డు తయారు చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. గత నెల క్రితం గ్రామసభ నిర్వహించారు.

నేడు కవ్వకుంటా. బుడ్డి బంద కో మ్మరి గ్రామాలకు సర్వేనెంబర్ 20.23 నెంబర్ లో 12 మంది రైతులను ఫీల్డ్ సర్వే నిర్వహించారు ఈ సర్వే కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు వమ్మలి జగన్నాధపురం. కో మ్మరి రెవెన్యూ కార్యదర్శిలు టీ కమలమ్మ జే సింహాచలమ్మ. సర్వేర్ భాష. సురేషు గ్రామస్తులుపాల్గొన్నారు.

# లక్ష్మీపేట లో గిరిజన మహిళలు ఖాళీ బిందెలతో నిరసన

**మాడుగుల ప్రజలకి చేరువ ప్రతినిధి**



అనకాపల్లి జిల్లా. వి.మాడుగుల మండలం.తాటిపార్తి పంచాయతీ. లక్ష్మిపేట గ్రామానికి ఇంటింటి కొలాయి ఏర్పాటు చేయాలని లక్ష్మి పేట గ్రామంలో ఖాళీ బిందెలతో బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు వీరికి మద్దతుగా ఆదివాసి గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి మాట్లాడుతూ లక్ష్మిపేట గ్రామంలో సుమారు 15 కుటుంబాలు నివసిస్తున్న గిరిజన గ్రామంలో నెల రోజుల నుండి మంచినీరుకు ఇబ్బందులు పడుతున్నారు గ్రామంలో ఉన్న ఒక బోరు నీరు రాకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారని గ్రామస్తుల సొంత నిధులతో బోరు రిపేర్లు చేయిస్తున్నారని 2023 - 2024 సంవత్సరంలో ఇంటింటి కూళాయిలు ఇస్తామని అధికారులు రిగ్గుతో బోరు తీయడం జరిగింది మూడు సంవత్సరాలైనా ఇంతవరకు ఇంటింటి కోళాయి ఏర్పాటు చేయకపోవడం వలన గిరిజన మహిళలు గిరిజనులు పశువులు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారు స్కూల్లో ఉన్న మోటార్ మంచినీరు పామాయిల్ తోటలో ఉన్న మోటార్ నీరుని వాడుచున్నారు తక్షణమే బోరు బాగు చేసి త్రాగునీరు అందించి ఇంటింటి కోలాయిలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు లేనిపక్షంలో ఖాళీ బిందెలతో ఎంపీడీవో ఆఫీస్ వద్ద గ్రామస్తులతో నిరసన కార్యక్రమం చేపడతామని నరసింహమూర్తి అన్నారు ఈ కార్యక్రమంలో తామర్ల. లక్ష్మి. ఉయ్యాల. చిన్నమ్మలు. తామర్ల. చిన్నమ్మలు. ఆగరి. పోతురాజు. వరహాలమ్మ. గిరిజనులు పాల్గొన్నారు.

# డీ పట్టా భూమి ఆక్రమణకు యత్నాలు!?






**- 35 ఏళ్లుగా సాగులో నా భూమి ఆక్రమణ కు ప్రయత్నాలు!?**
**- న్యాయం కోసం ఒంటరి మహిళ సీతా రామనేశ్వరి పోరాటం!?**
**- స్పందించని అధికార యంత్రాంగం!??**
**- కనిపించిన వారి కల్లా చేతులెత్తి మొక్కుతున్న బాధితురాలు!??**

**బుచ్చయ్యపేట ప్రజలకు చేరువ ప్రతినిధి**

సాగుకు ఉపయోగపడకుండా ఉన్న భూమిని సాగులోకి తీసుకొచ్చి 35 ఏళు గా సాగు చేస్తూ డి పట్టా పొందిన భూమిని కొంతమంది అక్రమార్కులు ఆక్రమించేందుకు చూస్తుండడంతో బాధితురాలు కనిపించిన వారి కల్లా చేతులెత్తి మొక్కుతూ కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సంఘటన అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం తైపురం గ్రామానికి చెందిన సీతా రామనేశ్వరి మన కుటుంబంతో సుమారు 35 సంవత్సరాలుగా తైపురం గ్రామంలో నివసిస్తున్నామనీ, భూమి లేని నిరుపేద కుటుంబం కావడంతో, తమ భర్త సీతా రాముతో కలిసి కొండ ప్రాంతంలోని భూమిని శ్రమతో శుభ్రం చేసి, తుప్ప డొంకలు తొలగించి, సాగుకు అనువుగా మార్చుకున్నామని తెలిపారు. ప్రభుత్వ విధానాల ప్రకారం ఆ భూమికి అప్పటి ప్రభుత్వం డీ-ఫారం పట్టా ఆమె భర్త సీతా రాము పేరుతో మంజూరు చేసింది. సర్వే నెంబర్ 285 /2.పట్టా పొందిన తర్వాత దంపతులు ఆ భూమిలో జీడిమామిడి తోట ఏర్పాటు చేసి, అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ తోటను చూసుకుంటూ వారి జీవనం సాగింది. ప్రతి సీజన్లో పండిన దిగుబడిపై ఆధారపడుతూ, కెనరా బ్యాంక్ నుండి క్రాప్ లోన్ తీసుకుని సాగుకు పెట్టుబడి పెట్టి, పంట చేతికొచ్చిన వెంటనే ఆ రుణం తీర్చేసే జీవన విధానం కొనసాగించేవారు. ఇదిలా ఉండగా, ఆమె భర్త సీతా రాము 2020లో అనారోగ్యంతో మరణించడంతో, ఆయన పేరుతో జమయ్యే రైతు భరోసా, పీఎం కిసాన్ యోజన వంటి ప్రభుత్వ పథకాలు ఆగిపోయాయి. తదనంతరం, భూమి వారసత్వ ప్రక్రియలో భాగంగా, అప్పటి మండల రెవెన్యూ అధికారులు ఆ భూమిని సీతా రామనేశ్వరి పేరుకు మార్చి, ప్రస్తుతం ఆమె పేరుతోనే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాల లబ్ది పొందెల సాయం చేశారన్నారు,అయితే, భూముల రేట్లు పెరగడంతో, ఆమె ఒంటరి మహిళ అనే అంశాన్ని దుర్వినియోగం చేస్తూ, తన భర్తకు తమ్ముళ్లైన సీత రమేశ్వరరావు, సీత ఎర్రి నాయుడు, సీత అర్జున్ రావు అనే ముగ్గురు వ్యక్తులు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. గతంలో వీరు తనపై దాడి చేయడంతో, ఆమె స్థానిక బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు వీరిపై ఎఫ్ .ఐ. ఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి విచారణలో, “ఈ భూమిలో మీకు సంబంధం ఏమిటి?” అనే అనుమానాలతో, అప్పటి ఎస్సై, ఎమ్మార్వో ఇద్దరూ ఈ ముగ్గురు వ్యక్తులపై బైండోవర్ చేసి నీ భూమికి ఎటువంటి భయం లేదు, అని అప్పటి మండల రెవెన్యూ అధికారి హామీ ఇచ్చారన్నారు తన భూమి రోడ్డు పక్కన ఉండడంతో, ప్రజలు చెత్త వేయడం, పంటను నాశనం చేయడం, భూమిలోకి వచ్చి పంటకు నష్టం చేయడం వంటి సమస్యలు తరచూ ఎదురయ్యాయి. తమ శ్రమతో సాగుచేసుకునే భూమి నష్టపోతున్నామనే ఆందోళనతో, తన సరిహద్దులు ప్రకారం భూమి చుట్టూ ఫెన్సింగ్ లైన్ వేసుకొని, అక్కడే భద్రత కోసం ఒక చిన్న రేకుల షెడ్డు నిర్మించి నివాసం ఉంటున్నామని ఆమె తెలిపారు. ఇంత జరిగినప్పటికీ, ఇటీవల మళ్లీ ఆమెను బెదిరిస్తూ, స్థానిక రాజకీయ నాయకుల అండతో భూమి వాటా ఇవ్వకపోతే తిరిగి దాడులు చేస్తామని బెదిరింపులు వచ్చాయని సీతా రామనేశ్వరి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “నేను ఒంటరిగా జీవిస్తున్నాను. మా భర్తతో కలిసి శ్రమించి సాగు చేసుకుంటున్న ఈ భూమినే మా జీవనాధారం. భయం, బెదిరింపులు, ఆక్రమణ యత్నాల మధ్య జీవితం వేధిస్తోంది. నాకు న్యాయం చేయాలి” అంటూ ఆమె మండల రెవెన్యూ అధికారులు, పోలీసులు, ప్రజా ప్రతినిధులను కోరారు.

# వైసిపి రైతు విభాగం అధ్యక్షుడిగా జాజిమొగ్గల ఈశ్వరరావు

**చీడికాడ ప్రజలకి చేరువ ప్రతినిధి**



చీడికాడ మండలం బైలపూడి గ్రామానికి చెందిన జాజిమొగ్గల ఈశ్వరరావు గారిని రైతు విభాగం అధ్యక్షులుగా నియమించినట్టు పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన పార్టీ స్థాపించిన దగ్గర్నుంచి పార్టీ బలోపేతం కోసం కష్టపడుతూ పార్టీ కోసం కృషి చేశారు. నా కష్టాన్ని గుర్తించి ఇంత చక్కటి గౌరవం ఇచ్చిన మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు బూడి ముత్యాల నాయుడు కి బైలపూడి గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని అలాగే మండలంలో ఉన్న రైతులందరికీ ఎల్లప్పుడు ఏ విషయమైనా అందుబాటులో ఉంటానని ఈశ్వరరావు తెలిపారు.

# రైతు సేవ కేంద్రం పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం





**పొన్నలూరు ప్రజలకు చేరువ ప్రతినిధి**
పొన్నలూరు మండలంలో అన్నీ గ్రామ రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీ కోసం,,కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సింగరకొండ సహాయ వ్యవసాయ సహాయకులు డాక్టర్ ఈ. నిర్మలా కుమారి మాట్లాడుతూ అన్నదాతలకు రానున్న కాలంలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ద్వారా రైతులకు మేలు చేయాలని నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రీటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుండి మద్దతు పాడి రైతులకు అండగా నిలిచి రైతులకు మేలైన యాజమాన్య పద్ధతిలో అధిక ఉత్పాదకత సాధిదించాలని ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలియజేసారు. మండల వ్యవసాయాధికారి వి రాము మాట్లాడుతూ ఈ కార్యక్రమం 24 వ తేదీ నుండి డిసెంబర్ 3 వ తేదీ వరకు అన్నీ రైతు సేవా కేంద్రాలలో జరుగుతుందని ,రైతు కుటుంబాలు అందరి సమాచారాన్ని సేకరించి వారి వివరాలని ఆన్ లైన్ లో పొందుపరచడం జరుగుతుందని తెలియజేసారు, పై కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్ పి శివరామ కృష్ణ, ప్రకృతి వ్యవసాయ అధికారి ఎస్తేరు రాణి, పొన్నలూరు గ్రామ వ్యవసాయ సహాయకులు టి వి వి నారాయణ అన్ని శాఖల అధికారులు రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి




**కనిగిరి : ప్రజలకు**



కనిగిరిలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గం లోని 6 మండలాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, వివిధ సమస్యలపై ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి వినతి పత్రాలను సమర్పించారు. వినతి పత్రాలను స్వీకరించిన ఎమ్మెల్యే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కనిగిరి నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పంపి, సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ప్రజాదర్బార్ కార్యక్రమాలను కొనసాగిస్తామని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ కమిటీలను పటిష్టం చేద్దాం



పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు సచివాలయంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమస్త సిబ్బంది తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు .కమిటీలు పటిష్టంగా పనిచేయాలన్నారు. బాల్యం పిల్లల హక్కు పిల్లలు ఉండే చోటు పాఠశాలలు, పిల్లలపై పని భారం వద్దే వద్దన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుడ్ షెఫర్డ్ సంస్థ మిషన్ డెవలప్మెంట్ ఆఫీసర్ సంజయ్ బరాయి మాట్లాడుతూ ప్రభుత్వం మరియు స్వచ్ఛత సంస్థలు కలిసి బాలల హక్కులు కాపాడాలి ఇద్దరి సమన్వయంతో బాల్య వివాహాలు గాని బాల కార్మిక వ్యవస్థను గాని నిర్మూలించవచ్చు అన్నారు .ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ అమరావతి పెదకూరపాడు క్రోసూరు తాడికొండ మండలాల్లో గ్రామస్థాయిలో బాల పార్లమెంట్ ఏర్పాటు చేసి పిల్లలకు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు బాలల సంఘాలు ఏర్పాటు చేసి పిల్లలకు ఎలక్షన్ జరిపించి మినిస్టర్స్ గా ఎన్నుకొని వారి చేత ఆ పార్లమెంటును సక్రమంగా జరిగే విధంగా వాళ్లకు కావాల్సిన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ముందుకు నడిపించడం జరుగుతుంది. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అనే విధంగా ఒక పార్లమెంట్ ని ఏర్పాటుచేసి వారి భవిష్యత్తుకి ఒక దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు అందుకే ఈ బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి పిల్లలందరూ బడికి వెళ్లే విధంగా బాల్య వివాహాలు నిర్మూలించే విధంగా ఈ కమిటీలు ఉపయోగపడుతున్నాయి అన్నారు .ఈ కార్యక్రమంలో బాబు, సిస్టర్ స్మిత, పవన్ కుమార్, సచివాలయ సిబ్బంది ,అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమరేశ్వరుని కార్తీక మాస ఆదాయం1 కోటి 57 లక్షల 82 వేల 956 రూపాయలు



అమరావతి పంచారామ క్షేత్రమైన శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానం లో కార్తీక మాస సందర్భంగా వచ్చినటువంటి నెలవారి ఆదాయం..
శ్రీ బాల చాముండిక సమేత శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానము అమరావతి.. కార్తీక మాస సందర్భంగా వచ్చినటువంటి ఆలయ ఆదాయం ప్రత్యేక దర్శనములు ద్వారా:- 46,86,050.00/- కార్తీక మాసము అభిషేకముద్వారా:- 14,91,900.00/-కార్తీక మాస పరోక్ష నిత్యాభిషేక పూజ ద్వారా:- 13,95,000/-లడ్డు ప్రసాదము ద్వారా:- 20,40,495/- అన్నదానము విరాళములద్వారా:-6,37,384/-లక్షబిల్వార్చన ద్వారా:- 3,02,900/- విరాళములు మరియు ఇతర సేవలు అన్నీ కలిపి:- 1,95,425/- హుండీలద్వారా:-50,33,802/-మొత్తము ఆదాయం:- 1,57,82,956/- హుండీల లెక్కింపు కార్యక్రమంలో సహాయక కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి ఈవో రేఖ
పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన పట్టాభి అవార్డుల ప్రదానం !




ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు డా. భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరుతో స్థాపించిన పట్టాభి కళాపీఠం 15 వ వార్షికోత్సవం మరియు పట్టాభి అవార్డుల ప్రదానోత్సవం స్థానిక బ్రాడీపేటలోని కొరటాల భవన్ లో జరిగింది. సభకు కళాపీఠం అధ్యక్షులు తూములూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ వివిధ రంగాలలోని 11 మంది మహిళామణులను ఎంపిక చేసి పట్టాభి అవార్డుతో సత్కరించడం జరుగుతోందని అన్నారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన అఖిల భారత పంచాయితీ పరిషత్ (దిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు డా. జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ, పట్టాభి సీతారామయ్య ఆంధ్రా బ్యాంకును స్థాపించి ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత వలివేటి శుభావతి మాట్లాడుతూ కళాపోషకులు, కళాభిమానుల ప్రోత్సాహమే కళాకారులను ఉత్తేజ పరుస్తుందని అన్నారు. జిల్లా అటవీ శాఖాధికారి హిమశైలజ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తాను చేస్తున్న కృషికి గుర్తింపుగా పట్టాభి అవార్డ్ దక్కడం ఆనందంగా ఉందని అన్నారు. వివిధ రంగాలలో ప్రముఖులైన వలివేటి శుభావతి, డా. లలితా సింధూరి, డా. లావణ్య, డా. ప్రశాంతి లక్ష్మీదేవి, కె. అనూరాధ, ధారా శ్రీలక్ష్మి, వి. నాగరత్నం, హిమ శైలజలకు పట్టాభి అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాటక రచయిత కావూరి సత్యనారాయణ, డా. ఆంద్రూ తదితర ప్రముఖులు ప్రసంగించారు.

## కనకదుర్గమ్మ అమ్మవారి సేవలో వేదిక్ ఆశ్రమ గురూజీ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీమన్నారాయణ గురూజీ



సోమవారం సాయంత్రం విజయవాడలోని కొలువుదీరి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారిని శ్రీశైలం, హరిద్వార్ లోని వేదిక్ గురుప్రస్తా ఆశ్రమ గురూజీ చల్లగుండ్ల శ్రీమన్నారాయణ గురూజీ కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు అర్చకులు వేద ఆశీర్వాదం అందించారు వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ మరియు అఖిల భారత పంచాయతీ పరిషత్( ఢిల్లీ )జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, అమర్ శేషంద్ర తదితరులు పాల్గొన్నారు. గురూజీ మాట్లాడు తూ అమ్మవారి దేవాలయం లోని సేవలు అద్భుతంగా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు దేవాలయం చాలా అభివృద్ధి చెందిందని సంతోషం వ్యక్తం చేశారు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని తెలిపారు

# అక్కుర్తి గ్రామంలో 'రైతన్న మీకోసం' ఐదు సూత్రాలపై అవగాహన

**శ్రీకాళహస్తి, నవంబర్ 24 ప్రజలకు చేరువ**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మార్గదర్శకత్వంలో 'రైతన్న మీకోసం ఐదు సూత్రాలు' కార్యక్రమం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అక్కుర్తి గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా అధికారులు, పార్టీ నాయకులు కలిసి ఇంటింటికి వెళ్లి రైతులకు ముఖ్యమంత్రి ప్రకటించిన ఐదు సూత్రాలైను నీటి లభ్యత, లాభసాటి పంటల విధానం, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు ు వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ మరియు సంబంధిత సంక్షేమ పథకాల వివరాలు కూడా రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు నేతృత్వంలో నిర్వహించారు.కార్యక్రమంలో కాపుగున్నేరి ఛైర్మన్ బతిరెడ్డి, శ్రీకాళహస్తి టిడిపి అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, మాజీ అధ్యక్షుడు కామేష్ యాదవ్, వ్యవసాయ అధికారులు రమేష్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, పార్టీ నాయకులు జగన్నాథం నాయుడు, రేవిళ్ళ రమేష్, జగదీష్ రెడ్డి, కృష్ణమనాయుడు, రమేష్ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, సుదర్శన్ రెడ్డి, సతీశ్, నరసయ్య, శివ, మణి గంగయ్య, బాబు సురేష్, బీజేపీ నాయకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి పిచ్చటూరు మార్గంలో ఆర్టీసీ బస్సులో డీజల్ లీకేజీ అలజడి

**శ్రీకాళహస్తి, నవంబర్24, ప్రజలకు చేరువ**



శ్రీకాళహస్తి డిపోకు చెందిన ఏపీ ఎస్ ఆర్టీసీ హైర్ బస్సుల నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తే ఘటన నేడు వెలుగు చూసింది. శ్రీకాళహస్తి నుంచి పిచ్చటూరు వెళ్లుతున్న ఒక ప్రైవేట్ హైర్ బస్సులో సుమారు 80 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్న సమయంలో డీజల్ లీకేజీ బయటపడింది.పిచ్చటూరు సమీపానికి చేరుకునే సమయంలో బస్సు డీజల్ ట్యాంక్ వద్ద నుంచి డీజల్ కారుతున్నట్లు ఒక మహిళా ప్రయాణికురాలు గమనించడంతో వెంటనే బస్సును ఆపివేశారు. ఆమె అప్రమత్తతతో బస్సులోని ప్రయాణికులందరినీ వెంటనే దింపడంతో ఒక పెద్ద ప్రమాదం తప్పింది.డీజల్ లీక్‌పై ప్రశ్నించిన ప్రయాణికులకు డ్రైవర్, కండక్టర్ సరైన సమాధానం ఇవ్వలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనతో ఏపీ ఎస్ ఆర్టీసీ అద్దె బస్సుల స్థితిగతులపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు."బస్సులకు సరైన ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించి, రోడ్లపైకి వదలాలని, ప్రజల ప్రాణాలను పట్టించుకోవాలని" వారు డిమాండ్ చేశారు

# దుప్పట్లు పాలు పంపిణీతో గిరిజనుల మనసులు గెలుచుకున్న దేవస్థాన చైర్మన్ కొట్టె సాయి



**శ్రీకాళహస్తి, ప్రజలకు చేరువ**
కాళికామాత దేవి ఆలయ సమీపంలోని వేదం ఎస్.టి కాలనీలో నేడు శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చలి తీవ్రత దృష్ట్యా ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజలను సంతోషింపజేసింది.తరువాత భరద్వాజ తీర్థం సమీపంలో ఉన్న మరొక ఎస్టీ కాలనీలో పిల్లలకు పాలు, బిస్కెట్లు, పండ్లు అందజేశారు. పిల్లలతో మాట్లాడి వారి ఆరోగ్యం, విద్య గురించి తెలుసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సేవా కార్యక్రమాలను హిందూ కార్మిక మండలి కన్వీనర్ గరికపాటి రమేష్ బాబు, అంబలి స్వామి ముందుండి సమన్వయం చేశారు.కార్యక్రమంలో స్థానిక జనసైనికులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 'ఆదర్శ పొరుగుదనం'పై అవగాహన

**శ్రీకాళహస్తి, నవంబర్ 24, ప్రజలకు చేరువ**



జమాతే ఇస్లామీ హింద్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఆదర్శ పొరుగు వారు ఆదర్శ సమాజం" కార్యక్రమంలో భాగంగా తిరుపతి నగర జమాతే ఇస్లామీ హింద్ శాఖ అధ్యక్షులు షేక్ అమీర్ బాష, ఏఐటీయూసీ బాధ్యులు పి. మురళి గారికి తెలుగులో దివ్య ఖురాన్ పుస్తకాన్ని బహూకరించారు.
ఈ సందర్భంగా కార్యక్రమ లక్ష్యాలు, సమాజంలో పరస్పర సహకారం, మంచి పొరుగుదనం ప్రాముఖ్యతపై వివరిస్తూ సంబంధిత కరపత్రాలను అందించారు.కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి విశ్వనాథ్, మహిళాసంఘ నేతలు మరియు ఇతర సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.